నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023

NAGARKURNOOL

పేజీలు : 12
PAGES

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే..

- కర్ణాటకలో హస్తం పాలన చూస్తే అధోగతే..
- ఆ రాష్ట్రంలో 5 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు
- బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

12



వెల్టూరు ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఇంటింటా దీపాలు.. లోగిళ్లలో ప్రమిదల వెలుగులు.. వీధుల్లో పటాకుల మోతలు.. ఇదే కదా దీపావళి.. ఇలా చిన్న, పెద్ద, పేద, ధనిక తేడా లేకుండా జరుపుకొనే వెలుగు జిలుగుల వేడుక. హిందువుల పవిత్ర పండుగల్లో ఒకటైన ఈ పర్వదినాన్ని ఆదివారం ప్రజలు సంబురంగా నిర్వహించుకోనున్నారు. ప్రతి ఏడాది అశ్వయుజ అమావాస్య రోజున నరక చతుర్దశిని నిర్వహిస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహించే పండుగ కోసం ఉమ్మడి జిల్లా సిద్ధమైంది. ధనత్రయోదశి, లక్ష్మీపూజకు ఎంతో ప్రత్యేకం. బహురూపాల్లో దీపాంతలు లభ్యమవుతున్నాయి. క్రాకర్స్ విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో సందడిగా మారాయి. అయితే పటాకులు కాల్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.

- నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/ వనపర్తి టౌన్, నవంబర్ 11

వివరాలు 6లో..

# దివ్వెల దీపావళి

- నేడు ఇంటింటా వెలుగుల పండుగ
- చెడుపై మంచి విజయానికి సంకేతం
- పటాకుల మోతతో మోగనున్న వీధులు
- ధనత్రయోదశి, లక్ష్మీపూజకు ప్రత్యేకం
- కొనుగోళ్లతో మార్కెట్లలో సందడి
- బహురూపాల్లో ప్రమిదల లభ్యం
- జోరుగా పటాకుల విక్రయాలు
- ఉమ్మడి జిల్లాలో పెరిగిన ధరలు

6 & 7

- హ్యాట్రిక్ కోసం హ్యాపీగా బీఆర్ఎస్ అభ్యర్థులు
- పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు, పేట, మక్తల్, అచ్చంపేటలో గెలుపు దిశగా..
- 2014, 2018 ఎన్నికల్లోనూ విజయఢంకా
- ఈసారి విజయం కోసం వ్యూహరచన
- విపక్షాలకు పరీక్షగా మారిన ఏడు సెగ్మెంట్లు
- కారు స్పీడుకు చేతులెత్తేసిన కాంగ్రెస్, కమలం

కారు టాప్‌గేర్‌లో దూసుకెళ్తున్నది. స్పీడును అందుకోలేక ప్రతిపక్షాలు డీలా పడ్డాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ దూకుడు కొనసాగుతున్నది. మరోసారి అన్ని స్థానాల్లో గెలిచి క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. ఏడు సెగ్మెంట్లలోని అభ్యర్థులు ముచ్చటగా మూడోసారి విజయం దిశగా దూసుకెళ్తున్నారు. 2014, 2018లో వరుసగా విజయం సాధించిన పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు,నారాయణపేట, మక్తల్, అచ్చంపేటలో ఈసారి గెలుపు నల్లేరుమీద నడకే అన్న సమీకరణలు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నది. అయితే ఇక్కడి రేస్‌గుర్రాల హ్యాట్రిక్‌ను ఎలాగైనా ఆపాలని ప్రతిపక్షాలు ఎత్తులు వేస్తున్నా.. గులాబీ పార్టీ వ్యూహరచనతో ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నది. దీంతో కాంగ్రెస్, బీజేపీకి పరీక్షగా మారాయి. ఇప్పటికే కాంగ్రెస్ బరిలో ఉన్న ఈ స్థానాల్లో అసమ్మతి భగ్గుమంటున్నది. టికెట్లు రాకపోవడంతో తీవ్ర అసహనంతో పలువురు బీఆర్ఎస్ గూటికి చేరారు. ప్రచారంలో కారు దూసుకెళ్తుండడంతో వార్‌వన్‌సైడే అన్నట్లు సమీకరణలు మారాయి.

- మహబూబ్‌నగర్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)




# ఔర్ ఏక్ ధక్కా.. హ్యాట్రిక్ పక్కా

ఉమ్మడి జిల్లాలో కారు టాప్‌గేరు



కొత్తకోటలో పటాకులు కొనుగోలు చేస్తున్న యువకులు

- మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేసుకుందాం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో ముమ్మర ప్రచారం
- అడుగడుగునా నీరాజనం పలుకుతున్న ప్రజలు

వివరాలు 12లో..

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



నాగర్‌కర్నూల్‌లో రాజు, నందిని కూతురు ఆకాంక్షను పలుకరిస్తున్న ఎమ్మెల్యే మర్రి



వెన్నచర్ల ప్రచారంలో మహిళలతో ఆప్యాయంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

# మరోసారి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- జూపల్లిని చిత్తుగా ఓడించాలి
- మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి పిలుపు
- వెన్నచర్లలో ఎన్నికల ప్రచారం ప్రారంభం

12

